ఘనంగా బతుకమ్మ సంబురాలు

శామీర్‌పేట, సెప్టెంబర్ 30: శామీర్‌పేటలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ కల్చరల్, కోఆర్డినేటర్ ధనవేణి, వీపీ డాక్టర్ చేతన, ఏబీపీ డాక్టర్ స్రవంతి, శిల్పారాథోడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్లగూడ 5వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ ప్రణీత, కౌన్సిలర్ సురేఖ

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 30: ప్రతి కాలనీలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్లగూడ 5వ వార్డు లక్ష్మీనగర్ ఫేస్-2లో రూ. 8 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, అంతర్గత మురికి కాలువ పనులను సోమవారం చైర్‌పర్సన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న 18 వార్డుల్లో అభివృద్ధి చేపట్టి, ప్రజలకు అవసరమైన వసతులు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురేఖ, నాయకులు భాస్కర్‌గౌడ్, రాము ముదిరాజ్, పాండు,ఆనంద్‌గౌడ్, సాయిగౌడ్, శ్రీరాము లు, సాయిలత, జగన్ సింగ్, జలాల్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.

మాజీ మేయర్ 'బొంతు'కు ఎమ్మెల్యే పరామర్శ



రామ్మోహన్ తల్లి కమలమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు

కాప్రా, సెప్టెంబర్ 30: హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి బొంతు కమలమ్మ ఆదివారం మృతిచెందారు. విషయం తెలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లిలోని బొంతు రామ్మోహన్ నివాసానికి సోమవారం ఉదయం వెళ్లి బొంతు కమలమ్మ మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జే.ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, బన్నాల గీతా ప్రవీణ్‌ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన

ఉద్దెమర్రిలో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ నాగజ్యోతి.

కాప్రా, సెప్టెంబర్ 30: కాప్రా డివిజన్ గాంధీనగర్‌లో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణరావు, కుషాయిగూడ ఎస్ఐ వెంకన్నతో కలిసి పౌరహక్కులపై అవగాహన కలిగించారు. వారు మాట్లాడుతూ పౌరుల విధులకు అసౌకర్యాలను కలిగిస్తున్నట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో గాంధీనగర్ మాజీ కౌన్సిలర్ బాలమ్మ, మహిళలు పాల్గొన్నారు.

ఉద్దెమర్రిలో..

శామీర్‌పేట: మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి ప్రజలకు పౌరహక్కులపై డిప్యూటీ తహసీల్దార్ నాగజ్యోతి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సరస్వతి,కార్యదర్శి మోహన్‌సింగ్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అవినీతి వ్యతిరేకంగాపై విద్యార్థులచే ప్రతిజ్ఞచేయిస్తున్న ప్రిన్సిపాల్ విజయకుమార్ తదితరులు

రామంతాపూర్,సెప్టెంబర్ 30: కేంద్ర విజిలెన్స్ కమిషన్ అవగాహన వారోత్సవాల ను పురస్కరించుకొని సోమవారం ఉప్పల్ ప్రభుత్వ డిగీ కళాశాలలో భారత్ ఎలక్ట్రానిక్ నాచారం వారి ఆధ్వర్యంలో అవినీతి, పక్షపాతం తదితర అంశాలపై విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బీఈఎల్ డిప్యూటీ మేనేజర్ బి. ఉమామహేశ్వర్‌రెడ్డి విద్యార్థులచే అవినీతి వ్యతిరేకతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ రమేశ్‌బాబు,ఎస్ఎస్‌పిఓ విశ్వనాథ్‌కుమార్,పి. విజయకుమార్,డాక్టర్ తిరుపతయ్య,ఆర్ చంద్రసాగర్,పి. ధనలక్ష్మి,వై. అనిత,కె. విద్య తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ భవన్‌కు స్థలం కేటాయించాలి

రామంతాపూర్, సెప్టెంబర్ 30: చిలుకానగర్‌లోని ప్రభుత్వ సర్వేనంబర్ 51 సేవాలాల్ మహారాజ్ భవన్‌కోసం 200గజాల స్థలం కేటాయించారని దానిని వెంటనే ఎస్టీలకు ఇచ్చి భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ సోమవారం కొర్ర కృష్ణ,బి. నందానాయక్,ఎన్. రవినాయక్,నర్సింహులు ఉప్పల్ తహసీల్దార్, డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.

హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా

ఘట్‌కేసర్,సెప్టెంబర్30: హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఘట్‌కేసర్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.హెచ్‌పీసీఎల్ పైప్‌లైన్ ప్రతినిధులు స్థానిక బస్టాండ్ వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం బస్టాండ్ సిబ్బందికి చెత్తబుట్టలను,శానిటరీ వస్తువులను అందజేశారు. బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బస్‌స్టాండ్ మేనేజర్ వెంకటేశ్ గౌడ్,శ్రీధర్, సిబ్బంది ఉన్నారు.

పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలి

నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

రామంతాపూర్/ కాప్రా సెప్టెంబర్ 30: ఉప్పల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా కమిషనర్‌తో ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్‌లు, కమ్యూనిటీహాళ్లు, శ్మశానవాటికలకు సంబంధించి పలు పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇంకా పలు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని, వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. శారదానగర్ ఏడిఆర్ఎం దవాఖాన వీధి నుంచి పాతరామంతాపూర్ బొడ్రాయి వరకు బీటీ రోడ్డు,ఇంద్రానగర్ మెట్ల గల్లీ నుంచి వీధి చివరి వరకు సీసీ రోడ్డు,శాంతినగర్ స్ట్రామ్ వాటర్ డ్రైన్ రిమోడలింగ్ ,ఈస్ట్ శ్రీనివాసపురం స్ట్రామ్ వాటర్ డ్రైన్ రిమోడలింగ్, భవానీనగర్ వీధినంబర్ 1లో సీసీ రోడ్డు తదితర సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు.వెంటనే పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలని అధికారులను కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించినట్టు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, బన్నాలగీతా ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, గంధం నాగేశ్వర్‌రావు, ప్రవీణ్ ముదిరాజ్, నవీన్‌గౌడ్, మహేష్‌గౌడ్,జంపాల్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ ఆమ్రపాలికి వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి.

గడ్డి పాలాల్లో కాలనీలను అభివృద్ధి చేయాలి

రామంతాపూర్: రామంతాపూర్ డివిజన్‌లోని భగాయత్ కాలనీలు ఏర్పడి 20 సంవత్సరాలు గడిచినా అభివృద్ధికి నోచుకోలేదని ఆ కాలనీలను అభివృద్ధి చేయాలని కోరుతూ సోమవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి కమిషనర్ ఆమ్రపాలికి వినతి పత్రం సమర్పించారు. 2020డీ నోటిఫికేషన్ చేసినా ఇప్పటి వరకు కేసీఆర్‌నగర్‌కాలనీతోపాటు పలు కాలనీలు జీహెచ్ఎంసీలో విలీనం ప్రక్రియ జరగలేదని కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇక్కడి కాలనీలలో ఇండ్లు కట్టుకున్నా పర్మిషన్ , ఇంటి నంబర్లు ఇవ్వలేదన్నారు. తక్షణం సదరు కాలనీల అభివృద్ధి చేయాలని కోరారు.స్పందించిన కమిషనర్ వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు,తిక్కారెడ్డి,నిరంజన్ గౌడ్,పెంటరాజు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

కీసరగుట్టలో 3నుంచి దేవీ శరన్నవరాత్రోత్సవాలు

కీసర, సెప్టెంబర్ 30: కీసరగుట్టలో శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 3 నుంచి 12వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి తెలిపారు. 3న గురువారం అమ్మవారిని శ్రీ బాలత్రిపుర సుందరీదేవిగా, 4న శ్రీ స్వర్ణకవచ శివ దుర్గాదేవిగా, 5న అమ్మవారిని శ్రీ గాయత్రిదేవిగా అలంకారం, 6న అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా, 7న శ్రీ లలితా త్రిపుర సుందరీదేవిగా,8న శ్రీ మహాలక్ష్మీదేవిగా, 9న శ్రీ సరస్వతీదేవిగా,10న శ్రీ దుర్గాదేవిగా,11న శ్రీ మహిషాసుర మర్థినిగా, 12న శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు.

తాటి చెట్ల ధ్వంసంపై విచారణ

శామీర్‌పేట,సెప్టెంబర్ 30: గీత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని సీసీఐ జిల్లా కార్యదర్శి డీజీ.సాయిలుగౌడ్ అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఆద్రాస్‌పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 33, 173-1, 174 ప్రభుత్వ భూమిలో గీత కార్మికులకు కేటాయించిన హరితహారంలో భాగంగా గతంలో3800 తాటి-ఈత మొక్కలు నాటారు. సదరు భూమిని కొందరు ఆక్రమించేందుకు తాటి చెట్లను ధ్వంసం చేయడంతో తహసీల్దార్‌కు గీతకార్మికులు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఎక్సైజ్ ప్రొబిషన్ సూపరింటెండెంట్ ఫయ్యాజుద్దిన్, సీఐ నవనీలతో పాటు అధికారులు సోమవారం గ్రామంలో పర్యటించి తాటి చెట్ల ధ్వంసం,గీత కార్మికులకు కేటాయించిన భూమిపై విచారణ జరిపినట్లు తెలిపారు.

ఆర్‌యూబీ నిర్మాణం వేగంగా పూర్తి చేసేలా కృషి

వాజ్‌పేయినగర్ రైల్వే ట్రాక్‌ను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యేమర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 30: వాజ్‌పేయినగర్ ఆర్‌యూబీ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం వాజ్‌పేయినగర్ రైల్వే సమీపం లోనికాలనీవాసులతో,ఆర్ఎన్‌బీఅధికారులు, రైల్వే అధికారులు, వాటర్‌వర్క్స్ అధికారులు, విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికుల ఇండ్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా డిజైన్ చేపిస్తున్నామని, వీలైనంతలో ఎవరికి నష్టంజరగకుండా చూస్తామని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పెరిగే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్‌యూబీ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో డి ప్యూటీ చీఫ్ ఇంజినీర్ రైల్వేస్ సంజీవ్ కుమా ర్, నాయకులు జగదీష్ గౌడ్, పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, జీకే హన్మంతరావు, రాముయాదవ్, ఉపేందర్‌రెడ్డి, చిన్నయాదవ్, మధుసూదన్‌రెడ్డి, సాయిగౌడ్, సూరి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ మధుకర్‌రెడ్డి

శామీర్‌పేట, సెప్టెంబర్ 30: రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని వ్యవసాయదారుల సేవా సహకార సంఘం చైర్మన్ మధుకర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేటలోని సొసైటీ ప్రాంగణంలో సోమవారం వ్యవసాయదారుల సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సౌకర్యార్థం శామీర్‌పేట సొసైటీలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సంఘం అభివృద్ధికి పాలకవర్గం సహకారంతో షటర్లు, గోదాములు నిర్మించామన్నారు. సభ్యుల్లో ఎవరైన మృతి చెందితే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు. లారస్ ట్యాబ్ చారిటబుల్ ట్రస్ట్, ఇక్రిశాట్ (అంతర్జాతీయ మెట్ట ప్రాంత పంట పరిశోదన సంస్థ)లు సంయుక్తంగా రైతుల వ్యవసాయ సంక్షేమం కోసం భూసార పరీక్ష వాహనం(మొబైల్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్)తో రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.కార్యక్రమంలో హైదరాబాద్ కోఆపరేటీవ్ యూనియన్ జాయిట్ సెక్రటరీ సురేఖ, ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ రాజేశ్ పశుమూర్తి, డాక్టర్ పుష్పజిత్ చౌదరి, సంఘం శామీర్‌పేట వైస్ చైర్మన్ ఐలయ్యాయాదవ్, డైరెక్టర్లు భూమిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతి, విష్ణు, బాహుసింగ్, నర్సింలు, సుదర్శన్‌రెడ్డి, చంద్రకళ, మేనేజర్ నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లను తెరిపించాలని కమిషనర్‌కు వినతి

వినతి పత్రం సమర్పిస్తున్న కాలనీ వాసులు

మేడ్చల్, సెప్టెంబరు 30: మూసి ఉన్న మూడు రోడ్లను తెరిపించి, కాలనీకి మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించాలని మేడ్చల్ మున్సిపాలిటీ రాఘవేంద్రనగర్ కాలనీవాసులు కమిషనర్ నాగిరెడ్డి సోమవారం వినతి పత్రం సమర్పించారు. పట్టణంలోని మూడో వార్డులో శ్రీరాఘవేంద్రనగర్ కాలనీతోపాటు టీచర్స్ కాలనీ, గణేశ్ గ్రీన్ పార్క్,విజేత విల్లాస్, వర్జన్ సిటీ విల్లాస్, బ్రాడ్‌వే, ఎస్ఎల్ఆర్ వెంచర్, అపర్ణ వెంచర్, ఇందిరమ్మ కాలనీ, ఎంఎన్‌డీ వెంచర్, అనన్య కాలనీ, బాలాజీనగర్, కెఎల్ఆర్, జయదర్శిని కాలనీ, హైటెక్, క్రీక్, సీఎంఆర్, విజ్ఞాన్ పాఠశాలలు, శాంతా బయోటెక్ కంపెనీ ఉన్నాయన్నారు. జాతీయ రహదారి పక్కన ఉన్న లోటస్ వెంచర్‌లో ఈ ప్రాంతానికి వచ్చే మూడు రోడ్లను మూసి వేశారన్నారు. ఆయా కాలనీలు, ప్రాంతాలకు వెళ్లేందుకు నాలుగు రోడ్లు ఉంటే ఒక రోడ్డు(కోర్టు రోడ్డు) మాత్రమే అందుబాటులో ఉందన్నారు. రోజు రోజుకు పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో కొత్త కొత్త కాలనీల ఏర్పాటవుతున్నాయని, నివాస గృహాలు పెరుగుతున్నాయని తెలిపారు. దీంతో కోర్టు రోడ్డు ఒక్కటి సరిపోవడం లేదని, ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. లోటస్‌లో లే ఔట్ ప్రకారం ఉన్న రోడ్లను తెరిపిస్తే వేలాది మంది అనుకూలంగా ఉంటుందని, అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించిన వారిలో కాలనీ అధ్యక్షుడు భద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు సాయి, మురళీ, రమేశ్, సత్యపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బాలచందర్, కేశవ రెడ్డి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు. కమిషనర్‌తో పాటు జిల్లా కలెక్టరేట్‌లో కూడా వినతి పత్రం సమర్పించారు.

ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 30: ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 63 వినతులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో..

కాప్రా: జీహెచ్ఎంసీ కాప్రాసర్కిల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణికి ఒకే ఒక్క ఫిర్యాదు అందింది. కాప్రా సర్కిల్ కుషాయిగూడ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలనీ, వాటిలో జరిగే రిజిస్ట్రేషన్లను అనుమతించకూడదనీ, వాటిలోఅసెస్‌మెంట్లు చేయకూడదనీ, లంచాలు తీసుకొని ఇప్పటికే అసెస్‌మెంట్లు చేసిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాప్రా బీజేపీ నాయకులులక్ష్మణ్‌గౌడ్, ప్రభాకర్ తదితరులు ఫిర్యాదు చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మేడ్చల్, సెప్టెంబరు 30: మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ ఫేజ్ 1, 2, 3, శ్రీకాలనీ, కిష్టాపూర్ రోడ్డు ప్రాంతాలకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు పట్టణ ఏఈ శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఎన్‌జీఓఎస్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి సాయంత్రం6గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

జిల్లా రిజిస్ట్రార్‌గా అశోక్‌కుమార్

మేడ్చల్, సెప్టెంబరు 30 : జిల్లా రిజిస్ట్రార్‌గా అశోక్‌కుమార్ కుమార్ నియామకమయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ జిల్లా రిజిస్ట్రార్‌గా పని చేసిన స్థిత ప్రజ్ఞ కరీంనగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. అశోక్‌కుమార్ ఆదిలాబాద్ నుంచి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు బదిలీ అయ్యారు.

ఉపకార వేతనాల దరఖాస్తులో నూతన మార్గదర్శకాలు

మేడ్చల్, సెప్టెంబరు 30: జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులకు అందజేసే పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను జారీ చేసిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థి పేరు ఎస్ఎస్సీ మెమోలో ఉన్నట్టుగా ఆధార్‌లో నమోదై ఉండాలన్నారు. ఎస్ఎస్సీ మెమో వివరాలను ఆధార్‌తో సరిపోలిన తర్వాత తాత్కాలిక 12 అంకెల ఈ-పాస్ ఐడీ ఇస్తామన్నారు. ఒకే వేళ మార్పులు ఉంటే మీ సేవా కేంద్రానికి వెళ్లి ఆధార్ వివరాలు సరి చేసుకోవాలన్నారు. ఈ పాస్ ఐడీ నంబరుతో దగ్గరలోని మీ సేవా కేంద్ర వద్ద బయో మెట్రిక్‌వేయాల్సి ఉంటుందన్నారు. బయోమెట్రిక్ అనంతరం విద్యార్థి దగ్గరంలోని ఇంటర్నెట్ సెంటర్‌ను సంప్రదించి, పూర్తి స్థాయి నమోదు ప్రక్రియ పూర్తి చేసి, సంబంధిత ధ్రువ పత్రాలను జత పరిచి, కళాశాలలో సమర్పించాలని సూచించారు. విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షలకు పెంచిందన్నారు. విద్యార్థి నమోదు ప్రక్రియపై ప్రభుత్వ, ప్రైవేట ఎయిడెడ్ కళాశాలల ప్రధానాచార్యులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

బ్యాడ్మింటన్‌లో మాస్టర్స్ టీంకు సిల్వర్ మెడల్

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 30: సింగపూర్‌లో జరిగిన 10వ ఎఫ్‌కేకే ఇంటర్‌నేషనల్ బ్యాడ్మింటన్ కప్‌లో ఇండియన్ మాస్టర్స్ టీం సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నట్లు టీం మేనేజర్ యూవిఎన్ బాబు తెలిపారు. గతనెల 27నుంచి సింగపూర్‌లో జరుగుతున్న ఈ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు కెప్టెన్ జేబీఎస్ విద్యాధర్‌సారధ్యంలో జరిగాయి. ఈపోటీల్లో లక్ష్మణ్, నందగోపాల్, జితేందర్ రెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొని సిల్వల్ మెడల్ కైవసం చేసుకున్నారు. మెడల్ సాధించిన క్రీడాకారులకు బ్యాడ్మింటన్ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

బతుకమ్మ,అలయి బలయికి ఏర్పాట్లు

ఘట్‌కేసర్,సెప్టెంబర్30: ఘట్‌కేసర్ గురుకుల్ మైదానంలో ఏర్పాటు చేసే బతుకమ్మ,అలయి బలయి,విజయ దశమి వేడుకల ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఇక్కడ ప్రతి సంవత్సరం జన చైతన్య సేవా సమితి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు.ఈ ఏర్పాట్లను సోమవారం జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యాదగిరి యాదవ్ స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం

కీసర, సెప్టెంబర్ 30: కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వరస్వామికి సోమవారం ఘనంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. శివభక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. గర్భాలయంలో శ్రీ మూలవిరాట్‌స్వామివారికి తేనే, ఆవుపాలు, గంధంతో ప్రత్యేక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంను నిర్వహించారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

మేడ్చల్ కలెక్టరేట్: పదవీ విరమణ పొందిన నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్ దంపతులను ఘజమాలతో సత్కరిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు

ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేయాలి

మౌలాలి డివిజన్‌లో పారిశుధ్య కార్మికులకు రిక్షా ట్రాలీలను అందజేస్తున్న కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్

మల్కాజిగిరి, సెప్టెంబర్ 30: ప్రజల ఆరోగ్యం కోసం పారిశుధ్య కార్మికులు కృషి చేయాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం మౌలాలిలో పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌తో కలసి కార్పొరేటర్ రిక్షా ట్రాలీలను అందజేశారు. అల్వాల్‌లో చెత్త సేవకరన గురించి స్థానికులకు అవగాహన కల్పించి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సరసింహారెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ రజని, సూపర్‌వైజర్ ప్రభాకర్, హార్టికల్చర్ ఆఫీసర్ ప్రవీణ, వెంకటేష్, చిత్తారి, అజయ్, భారతి, అంజమ్మ, కిష్టమ్మ, మనిషా, అంజయ్య, సూరయ్య, శివగౌడ్, వెంకటేష్, శ్రీను, రమణపాల్గొన్నారు.

హిందీ భాషకు ప్రాముఖ్యతనిచ్చి లక్ష్యాన్ని నెరవేర్చుదాం

జవహర్‌నగర్, సెప్టెంబర్ 30: మనమందరం... మనమెక్కడ అనే నినాదంతో హిందీభాషకు ప్రాముఖ్యతనిచ్చి లక్ష్యాన్ని నెరవేర్చుదామని సీఆర్‌పీఎఫ్ డీఐజీపీ అనిల్‌మింజ్ సీఆర్‌పీఎఫ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. హిందీ దివాస్‌ను పురస్కరించుకొని జవహర్‌నగర్ కార్పొరేషన్ సీఆర్‌పీఎఫ్ క్యాంపస్‌లో ఉద్యోగులకు హిందీ దివాస్‌పై పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఐజీపీ అనిల్‌మింజ్ హాజరై మాట్లా